క్లుప్తంగా

హాస్టల్‌లో సౌకర్యాలు కల్పించాలి

సుభాష్‌నగర్: నగరంలోని ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌కు తరలివచ్చి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. మహేష్ మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ స్కూల్, హాస్టల్, ఆనంద నిలయం, వికలాంగుల సంక్షేమ హాస్టల్, ఎస్సీ హాస్టల్ ఒకే ఆవరణలో కొనసాగుతున్నాయన్నారు. హాస్టల్ ఆవరణలో చెత్తాచెదారం పేరుకుపోయి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. నాయకులు వేణు, మారుతి పాల్గొన్నారు.

సమాజంలో అసమానతలపై పోరాడాలి



జక్రాన్‌పల్లి: సమాజంలో అసమానతలను తొలగించడానికి ఉద్యమించాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి ప్రభాకర్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో సోమవారం సీపీఐఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఐఎంఎల్ ప్రజాపంథా, సీపీఐఎంఎల్ ఆర్ఐ, సీపీఐఎంఎల్ పీసీసీ పార్టీలు ఒకటిగా ఏర్పడి సీపీఐఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్‌గా అవతరిస్తున్నాయని అన్నారు. ఖమ్మంలో వచ్చే నెల 3నుంచి 5వరకు జరిగే విలీన మహాసభలకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. నాయకులు తలారి గంగాధర్, అనిల్‌కుమార్, నిఖిల్, శంకర్, మోహన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ కళాశాల కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం వైస్ ప్రిన్సిపాల్ వేణుకు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు నాగేష్, సలీం మాట్లాడుతూ.. గ్రంథాలయంలో విద్యార్థులకు సరిపడా పాఠ్యపుస్తకాలు, కాంపిటీటివ్ పుస్తకాలు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కళాశాలలో పీజీ, డిగ్రీ సంబంధించిన ల్యాబ్, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. నాయకులు నజీర్, కోశాధికారి అరుణ్, వర్ధన్, మంగ, పుష్ప, రాగవి, సోనీ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఖలీల్‌వాడి: నగరంలోని హోటల్ టీఆర్‌పీ బ్లిస్‌లో సోమవారం జేసీఐ(జూనియర్ చాంబర్స్ ఇంటర్నేషనల్) స్ఫూర్తి ఎన్నికలు నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా వజ్జ మహేందర్ ఎన్నికయ్యారు. సెక్రెటరీగా సలవడి వెంకటేష్, ట్రెజరర్ మల్లెపూల విఠలేశ్వర్, వైస్ ప్రెసిడెంట్, డైరెక్టర్లుగా వజ్జ నవనీత, నక్క నవీన్, రవళి, వినోద్, ఉట్నూర్ నరేష్, పావని, నిరీష, వజ్జ రమేష్, సూర్య కిరణ్, మర్రి సదాశివరెడ్డి, సీరడి దత్తాత్రి, కొట్టూరి శ్రీకాంత్, గంగామణి, హేమలత, చంద్రకాంత్, దాసరి ఫణీంద్ర ఎన్నికయ్యారు. వ్యాపారవేత్త కొండా సత్య ప్రసాద్, గోవింద్ కన్కనీ, వైస్ ప్రెసిడెంట్ హరి కోయల్కర్ పాల్గొన్నారు.

మాజీ డీసీవోపై చర్యలు తీసుకోవాలని తీర్మానం

సుభాష్‌నగర్: జిల్లా సహకార అధికారిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన సింహాచలంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డీసీసీబీ తీర్మానం చేసింది. ఈ మేరకు సోమవారం డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన మహాజనసభ నిర్వహించారు. మూడు, నాలుగు సీజన్లుగా ధాన్యం కొనుగోలు విషయంలో సొసైటీలకు రావల్సిన కమీషన్ రాకపోవడంపై చర్చించారు. ధాన్యం కమీషన్ రాక చాలా సొసైటీలు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యాయని చైర్మన్లు వాపోయారు. గతంలో ఈ విషయమై ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఇందుకు బాధ్యుడైన డీసీవోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంకు డైరెక్టర్లు, ఉమ్మడి జిల్లా సొసైటీ చైర్మన్లు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

దంత వైద్యశిబిరం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని సెయింట్ జేవియర్స్ పాఠశాలలో సోమవారం మేఘన ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు చేశారు. వైద్య నిపుణులు వెంగల్ రావు, పాఠశాల చైర్మన్ నర్సింగరావు, ప్రిన్సిపాల్ లతా గోడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిజామాబాద్ మున్సిపాలిటీ, నుడా పరిధిలో నాన్ లే–అవుట్ వెంచర్లు లెక్కలేనన్ని ఉన్నాయి. ప్రభుత్వాలు కఠినంగా చట్టాలు చేస్తూనే ఉన్నా.. కొంతమంది అక్రమార్కులు లెక్కచేయడం లేదు. దీంతో నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

• వెంచర్ పక్కాగా ఉండాల్సిందే!



- అక్రమంగా ఏర్పాటు చేస్తే చర్యలు
- అనుమతులు తప్పనిసరంటున్న మున్సిపల్ అధికారులు

మున్సిపల్ రిపోర్ట్

నిజామాబాద్‌నాగారం: నగర పరిధిలో వెంచర్ ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ అనుమతులు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు పేర్కొంటున్నారు. ఈమేరకు ప్రభుత్వం పక్కాగా నిబంధనలు అమలు చేయాడానికి టీఎస్ బీపాస్ చట్టాన్ని తెచ్చింది. దీంతో మున్సిపాలిటీ, నుడా పరిధిలో ఎక్కడ ఎన్ని ఎకరాల్లో వెంచర్‌లు వేయాలన్నా అనుమతులు తప్పనిసరి. నుడా పరిధిలో నాన్ లే అవుట్ వెంచర్లు లెక్కలేనన్ని ఉన్నాయి. నగరంలోని 60 డివిజన్ పరిధిలో, నుడా పరిధిలో 72 గ్రామాల్లో నాన్ లే–అవుట్ వెంచర్లు ఎన్నో ఉన్నాయి. వాటిలో అధికారికంగా అనుమతి తీసుకున్న వెంచర్లు కేవలం పదుల సంఖ్యలో ఉన్నాయి. పక్కాగా అనుమతి ఉన్నా వెంచర్లతో అన్ని రకాల బెనిఫిట్స్ సులువుగా లభిస్తాయి. నాన్ లేఅవుట్ వెంచర్లు, అక్రమ వెంచర్లలో ఎన్నో ఇబ్బందులు ఇక్కట్లు ఉంటాయి. ఈక్రమంలో నిర్వాహకులు చేసే మోసాలు గుర్తించాల్సిన అవసరం ముఖ్యంగా కొనుగోలు చేసే వారిపైనే ఉంటుంది. వెంచర్ యజమానులు టీఎస్ బీపాస్ చట్టాన్ని తప్పనిసరిగా అమలు చేయాలి. లేదంటే ఎన్నో ఇబ్బందులు ఏర్పడుతాయి.

అనుమతులు తీసుకోవాలి..

నుడా, మున్సిపాలిటీ పరిధిలో ఎవరైనా వెంచర్లు వేయాలంటే ఖచ్చితంగా మున్సిపాలిటీ, లేదా నుడా పరిధిలో అనుమతులు తీసుకోవాలి. అక్రమంగా వేస్తే కఠినంగా చర్యలు ఉంటాయి. ముఖ్యంగా టీఎస్ బిపాస్ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి. – **శ్యామ్, డీసీపీ, నిజామాబాద్**

నిబంధనలు ఇవే..

- వెంచర్‌లో 9శాతం ఖాళీ స్థలం పెట్టాలి. ఈ ఖాళీ స్థలాల్లోనే పాఠశాల, క్రీడా మైదానం తదితర వాటిని ఏర్పాటు చేయాలి
- ఒక్కశాతం ప్రజా వినియోగం నిమిత్తం ట్రాన్స్‌ఫార్మర్, వాటర్ ట్యాంక్, చెత్త వేయడానికి స్థలం వదలాలి.
- 2.5శాతం స్థలంలో కిరణా దుకాణం, పాల దుకాణం, మెడికల్, క్లినిక్ ఇందులో ఏదైనా ఏర్పాటు చేయాలి.
- ఇలా మొత్తం 12.5శాతం స్థలం రిజర్వ్ పెట్టాలి.
- ప్రతి వెంచర్‌లో రోడ్లు, డ్రెయినేజీ, వీధి దీపాలు సైతం ముందుగానే ఏర్పాటు చేయాలి.
- ఆయా ప్రాంతాల్లో ఏరియా మార్కెట్ రేటును బట్టి ఫీజులు నుడా, మున్సిపాలిటీకి చెల్లించాలి.
- ఈ ప్రక్రియ పూర్తి కాగానే మొదట డ్రాఫ్ట్ ఇస్తారు. అంటే డమ్మీ వెంచర్ అనుమతి ఇస్తారు. ఈ అనుమతి ఇచ్చే సమయంలోనే అదనంగా 15 శాతం మున్సిపాలిటీ లేదా నుడాకు తనఖా పెట్టాలి.
- సరిగ్గా రెండేళ్ల తర్వాతా వెంచర్‌ను పక్కగా నిర్మించడంతో వెంచర్‌లో అన్ని రకాల సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలి.
- లేకుంటే ఈ 15శాతం తనఖా పెట్టిన స్థలం లేదా ప్లాట్లు అమ్మేయడానికి యాక్షన్ చేసే అధికారం మున్సిపాలిటీ, నుడాకు ఉంటుంది.
- అన్ని నిబంధనల ప్రకారం వెంచర్ నిర్మిస్తే రెండేళ్ల తర్వాతా ఫైనల్ లేఅవుట్ రిలీజ్ కోసం నిర్ణీత ఫీజు చెల్లిస్తే మున్సిపాలిటీ, నుడా నుంచి రిలీజ్ చేస్తారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి





నగరంలో శివాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు.. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ.. ధర్పల్లిలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సోమవారం ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో శివాజీ విగ్రహాలు, చిత్రపటాలకు హిందూ సంఘాల ప్రతినిధులు, వివిధ విద్యార్థి, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. పలు గ్రామాల్లో స్థానిక యువకులు కాషాయ జెండాలతో బైక్ ర్యాలీలు నిర్వహించారు. నగరంలో జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు, ధర్పల్లిలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు శివాజీ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో శివాజీ విగ్రహాన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ఇందూరు జిల్లా కార్యవహ వారె దస్తగిరి ఆవిష్కరించారు. నగరంలోని ఆర్ఆర్ చౌరస్తాలోగల శివాజీ విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆదర్శనగర్‌లో జెండా ఆవిష్కరించి శోభాయాత్ర ర్యాలీలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని హిందూ ధర్మాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. జిల్లా కేంద్రంలో విశ్వ హిందూ పరిషత్, బజ రంగ్‌దళ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నగరంలోని గౌతంనగర్‌లో నిర్వహించిన శివాజీ మహరాజ్ శోభాయాత్రను మేయర్ దండు నీతూ కిరణ్ ప్రారంభించారు. మహిళలు మంగళ హారతులతో శోభాయాత్రకు స్వాగతం పలికారు. సమితి అధ్యక్షుడు లక్ష్మన్ రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.



హుస్సేన్‌నగర్ గ్రామంలో..



బర్ధిపూర్ గ్రామంలో..



ఇందల్వాయిలో..



పడకల్ గ్రామంలో..



నగరంలో సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో..



మంచిప్పలో..



సుద్దపల్లిలో బీజేవైఎం ఆధ్వర్యంలో..



నగరంలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో..



నగరంలో పూలమాలలు వేస్తున్న నాయకులు



నగరంలో శోభాయాత్రలో పాల్గొన్న మేయర్



నగరంలో శివాజీ విగ్రహంతో శోభాయాత్ర



ర్యాలీలో పాల్గొన్న నగర యువకులు





నివాళులు అర్పిస్తున్న శివాజీ యువజన సంఘ సభ్యులు.. శివాజీ వేషధారణలో బాలలు

సంక్షిప్తం..

తెయూ డైరీ ఆవిష్కరణ

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ నూతన సంవత్సరం డైరీని సోమవారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి ఆవిష్కరించారు. ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్, కామర్స్ డీన్ రాంబాబు, ఆర్ట్స్ డీన్ లావణ్య, ఈసీ మెంబర్ రవీందర్‌రెడ్డి, అధ్యాపకులు ప్రసన్నరాణి, పున్నయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లు సాయాగౌడ్, విజయలక్ష్మీ, ఏఈ వినోద్, అకౌంటెంట్ భాస్కర్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో పాల్దా మాజీ సర్పంచ్ మృతి

నిజామాబాద్ రూరల్: మండలంలోని పాల్దా గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ఆల్ల సుప్రియా(28)అనారోగ్యంతో ఆదివారం అర్ధరాత్రి మృతి చెందింది. సోమవారం నిర్వహించిన అంత్యక్రియల్లో పార్టీలకు అతీతంగా నాయకులు హాజరై, ఆమెకు నివాళులు అర్పించారు.

బోరుబావి తవ్వకం

ఇందల్వాయి: మండలంలోని సామ్యానాయక్ తండాలో సోమవారం జెడ్పీటీసీ నిధులతో బోరుబావి తవ్వించి, మోటారు బిగించినట్లు బీఆర్ఎస్ నాయకుడు రఘు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ సుమనరెడ్డికి తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు.

మేయర్‌ను కలిసిన అదనపు కమిషనర్



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషన్‌గా బదిలీపై వచ్చిన శంకర్ సోమవారం మేయర్ నీతూకిరణ్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు.

విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో సోమవారం శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కరస్పాండెంట్ సుజన్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ వెంకట్‌రెడ్డి, రవీందర్‌రావు, దత్తు పాల్గొన్నారు.

నూతన దంపతులకు ఆశీర్వాదం



నిజామాబాద్‌నాగారం: రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కుమారుడి వివాహం ఇటీవల జరిగింది. ఈసందర్భంగా నూతన దంపతులను నిజామాబాద్ ఎమ్మెల్సీ బొమ్మమహేష్‌కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదించారు. కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు అభినందన



నిజామాబాద్‌నాగారం: జాతీయస్థాయి అథ్లెటిక్స్ గోల్డ్‌మెడలిస్ట్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఖైసర్ ప్రోత్సహంతో ముగ్గురు నర్సింగ్ ఆఫీసర్, ఒకరు పోలీసు డిపార్టుమెంట్‌లో ఉద్యోగం సాధించారు. ఈసందర్భంగా వారిని సోమవారం ఖైసర్ అభినందించారు. ఫిరోజ్, అయేష, అబ్దుల్ రహ్మాన్, అన్వర్ తదితరులు ఉన్నారు.



నేటి చిత్రం..

రైల్వేస్టేషన్ వద్ద అధ్వానంగా మారిన డివైడర్

డివైడర్లు సరే.. మొక్కలేవి?

నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డు మధ్యలో అధికారులు ఇటీవల డివైడర్లు నిర్మించారు. కానీ వాటిలో మొక్కలు పెంచడం మరిచారు. దీంతో రాత్రి అయితే చాలు డివైడర్లు మందుబాబులకు అడ్డాగా మారుతున్నాయి. ఇప్పటికైన అధికారులు స్పందించి మొక్కలను ఏర్పాటు చేసి, పెంచాలని ప్రజలు కోరుతున్నారు. –సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ఆధ్యాత్మికం..

శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



సిరికొండ: మండలంలోని తూంపల్లి శివారులోగల ఎదురుకొండ లక్ష్మీవేంటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఉత్సవ విగ్రహాలకు పల్లకీసేవ నిర్వహించి ఆలయానికి తీసుకెళ్లారు. అనంతరం ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.

ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో సోమవారం రేణుకా ఎల్లమ్మతల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను వైభవంగా నిర్వహించారు. పురోహితులు ప్రత్యేక పూజలు చేసి నవగ్రహ పూజ, హోమం జరిపారు. భక్తులకు అన్నదానం చేశారు. గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

25న మార్కండేయ ఆలయ పునఃప్రతిష్ఠాపన



నిజామాబాద్ సిటీ: నగరంలోని కోటగల్లిలోగల భక్త మార్కండేయ సహిత శివపంచాయతన, నవగ్రహ ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవం ఈ నెల 25నుంచి 29 వరకు నిర్వహించనున్నట్లు నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జెటి వెంకట నర్సయ్య సోమవారం తెలిపారు.జగద్గురు శంకరాచార్యులు విద్యారణ్య భారతిస్వామి చేతులమీదుగా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సభ్యులు మార్కండేయ స్వామి మాల ధరించారు. సంఘ అధ్యక్షుడు గుజ్జెటి వెంకట నర్సయ్య, ఉపాధ్యక్షుడు వెంకట నర్సయ్య, కొండ వెంకటేష్, దశరథం, రాములు, లక్ష్మన్, సత్యపాల్, విశ్వనాథం, దేవిదాస్, గాలిపల్లి నారాయణ, దాసరి గుండయ్య ఉన్నారు.

కృష్ణ మందిరం రజతోత్సవాలు



నిజామాబాద్ సిటీ: శివాజీనగర్ శ్రీకృష్ణ మందిరంలో సోమవారం ఆలయ రజతోత్సవాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. కృష్ణానంద స్వామీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. నేడు ఆలయంలో అభిషేకం, కృష్ణాష్టోత్తర శతనామావళి కార్యక్రమాలు జరుగనున్నాయి.

ఖిల్లా రామాలయంపై శిఖర ప్రతిష్ఠాపన



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఖిల్లా రామాలయంలో శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం ముగిసింది.ఈసందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా, వీరేశం, శ్రీశైలం, వేద పండితులు కందకై నరసింహమూర్తి(నాని పంతులు), తాళ్లకొండ శ్రీధరాచార్యులు, వైభవ జోషి, పోశెట్టి పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,200	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	59,215	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	30
జిర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	60	80
పుదీనా	25	50	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: ఊరు పేరు భైరవకోన (తెలుగు) - 1.40, 7.35, 10.30, హనుమాన్ (తెలుగు) 4.30
- స్క్రీన్-2: ఈగల్(తెలుగు)-10.35 10.30 హనుమాన్(తెలుగు)-1.35 7.30
- స్క్రీన్-3: ఈగల్ (తెలుగు) - 1.30, 4.30,7.30 హనుమాన్(తెలుగు) - 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: మేడమ్ వెబ్(ఇంగ్లీష్)-12.20 తేరిబాతోమే(హిందీ)-3.00 ఓయ్(తెలుగు)-6.10 ఊరు పేరు భైరవ కోన(తెలుగు)-9.40
- స్క్రీన్-2: ఈగల్ - 12.00, 10.00 హనుమాన్ (హిందీ) 3.20, 6.40
- స్క్రీన్-3: రాజధాని ఫైల్స్ (తెలుగు) - 1.00 మేడమ్ వెబ్ (ఇంగ్లీష్) - 4.20, 10.05
- స్క్రీన్-4: ప్రవీణ్ ఐపీఎస్ (తెలుగు) - 12.40, ఊరు పేరు భైరవకోన 4.20, మేడమ్ వెబ్ (ఇంగ్లీష్) 7.20 తేరి బాతోమే (హిందీ), 10.00

దేవి: హనుమాన్ (తెలుగు)
నటరాజ్: అంబాజీపేట మ్యారేజి బ్యాండ్(తెలుగు)
లలితామహల్: ఈగల్ (తెలుగు)
విజయ్: లాల్‌సలామ్(తెలుగు) 11.15, 6.15 యాత్ర-2 (తెలుగు) 2.15, 9.15